genesis Burson-Marsteller

impact
www.impactmeasurement.co.in

Date : 30-Apr-2012 | Edition : Hyderabad | Page No.: 11 | Page Name: n.a. | Size: 153.07 sq. cm

Sector: Others | Circulation: 70081 | AVE: INR 0.00 | Frequency: Daily

Publication: Andhra Prabha - Hyderabad | Title: Dance karo Dance..!

News Monitored for: Pepsi - Brands

# Andhra Prabha - Hyderabad

## డ్యాన్స్ కరో డ్యాన్స్..!



ఔత్సాహిక డాన్సర్లను ప్రోత్సహిస్తూ, స్టైలిష్ స్టార్. టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్‌తో కలిసి డాన్స్ చేసే అవకాశాన్ని కల్పించేందుకు సెవన్ అప్ ప్రారంభించిన 'డాన్స్ ఫర్ మీ లెమన్ గ్యాంగ్' పోటీలు జోష్‌గా సాగాయి. రవీంద్రభారతిలోని మినీ ఆడిటోరియంలో రెండు రోజులుగా జరిగిన ఈ ఆడిషన్స్ ఆదివారం కూడా ఉత్కంఠ జరిగాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుండి డాన్సర్లు బృందాలుగా తమ గ్రూప్‌తో కలిసి యువతీయువకులు హిందీ , తెలుగు, వెస్టర్న్ మ్యూజిక్‌పై డాన్స్ చేశారు. ప్రతిభను నిరూపించుకునేందుకు బృందాలు ఒకరిని మించి మరొకరు స్టెప్పులతో అదరగొట్టారు. ప్రముఖ కొరియోగ్రాఫర్లు రామ్ ప్రసాద్ , వి.ధన్‌రాజ్‌లు ఈ ఎంపిక ప్రక్రియ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ముఖ కవళికలు, శరీర భాష , దుస్తులు , ఎంపిక చేసుకున్న పాట , అందుకు అనుగుణంగా చేసిన డాన్స్ వంటి అంశాలను పరిశీలించారు. హైదరాబాద్‌తో పాటు బెంగుళూర్ , చెన్నై నుండి ఎంపికైన ఫైనలిస్ట్‌లతో గ్రాండ్ ఫినాలే నిర్వహించనున్నది.

సిటీకల్చర్ ప్రతినిధి



© Andhra Prabha - Hyderabad